ఆంధ్రభూమి వివిధ వార్తా సంచిక

ఆదివారం 30-11-1975

తెలంగాణాలో స్థానిక సంస్థల చరిత్ర

1928 ఫస్లీ (189) లో విడుదలైన దస్తూర్ ఉల్ అమల్ (నియమావళి) ప్రకారం తెలంగాణా లోని తాల్వా (జాగీరు, సర్వేజాను ప్రాంతాలు కాని ప్రభుత్వ భూములు) ప్రాంతాలలో వసూలైన శిస్తులో రూపాయికి అణా చొప్పున లోకల్ ఫండుకు జమలాయించవలసిందిగా నిర్దేశించ బడింది. లోకల్ సెస్సులో వసూలైన మొత్తంలో ప్రతి అణాలో (7) పాయాలు పబ్లిక్ వర్క్సు పనులకు, (3) పాయాలు విద్యకు, (2) పాయాలు ఆరోగ్యానికి ఖర్చు పెట్టేవారు (అణాకు పంద్రెండు పాయాలు) ఈ చట్టాన్ననుసరించి ప్రతిజిల్లాకొక జిల్లా బోర్డు, ప్రతి తాలూకా కొక తాలూకా బోర్డు లేర్పడ్డాయి. ఈ బోర్డు సభ్యుల్లో సగం మంది అధికారులే ఉండేవారు. మిగతా సగం మందిని ప్రభుత్వం నామినేటు చేసేది. జిల్లా బోర్డుకు దువ్వాలాల్గుడా, (డిప్యూటీ కలెక్టరు) తాలూకా బోర్డుకు తహశీల్దారు అధ్యక్షులుగా ఉండేవారు. ఈ బోర్డులు ఆయా సూబేదార్ల (రెవిన్యూ డివిజనల్ కమిష్నర్లు) పర్యవేక్షణలో పని చేస్తూ ప్రభుత్వం లోని స్థానిక సంస్థలశాఖకు బాధ్యత వహించేవి.

లోకల్ సెస్సును వసూలు చేసే మూలధనం 1309 ఫస్లీ (1900)లో వచ్చింది మారుతున్న పరిస్థితులకు అనుకూలంగా 1317 ఫస్లీ (1908), 1319 ఫస్లీ (1910) 1349 ఫస్లీ (1940)లో మూడు అనుబంధ చట్టాలు వెలువడ్డాయి. గ్రామీణ ప్రాంతాల నుండి వసూలవుతున్న లోకల్ సెస్సును పూర్తిగా జిల్లా, తాలూకా కేంద్రాలకే వినియోగ మౌవుతున్న పద్ధతికి ఈ చట్టాల వల్ల స్వస్తి చెప్పబడింది. 1343 ఫస్లీ (1934) నుండి ప్రభుత్వం ఈ బోర్డులో గ్రామీణ సభ్యుల సంఖ్యను పెంచి గ్రామ ప్రాంతాల అభివృద్ధికి ఎక్కువ ప్రాధాన్యతనివ్వబడింది. మునిసిపల్ తాలూకా కమిటీల గణనం 1900 లో వచ్చినా, ఇవి వని ప్రారంభించటానికి చాలా కాలమే పట్టింది. 1934 లో వివిధ మునిసిపల్ కమిటీలలో అనధికార సభ్యుల కోటాను పెంచడం వల్ల చిన్న చిన్న పట్టణాలలో కూడా అనధికార సభ్యుల మెజారిటీతో టౌన్ కమిటీ లేర్పాటుకు అవకాశం లభించింది. అయితే వీటి అధికారాలు, విధుల గురించి ఒక నిర్దిష్ట ప్రకటన ఇంతవరకు వెలువడనందున పూర్వపునిజాంప్రభుత్వం 1942 లో స్థానిక సంస్థల కార్యనిర్వహణకు ఒక బృహత్తర పథకాలతో ఈ క్రింది చట్టాలను ప్రకటించింది.

(1) స్థానిక సంస్థల రుణ చట్టం. (2) పంచాయతీల చట్టం, (3) జిల్లా బోర్డుల చట్టం, (4) మునిసిపల్, టౌన్ కమిటీల చట్టం. (5) పారిశుద్ధ్య అధికారాల చట్టం. (6) కంటోన్మెంటు చట్టం. మొదట నిర్దేశించిన చట్టంలో ప్రజా సౌకర్యాల వసులు చేపట్టటానికి ప్రభుత్వం నుండి ఇతర సంస్థల నుండి వ్యక్తుల నుండి ఋణాలను స్వీకరించే అధికారాలు స్థానిక సంస్థలకు మొదటిసారి లభించాయి లభించిన యీ అవకాశాన్ని కొన్నిస్థానిక సంస్థలు చక్కగా వినియోగించుకొని మంచి పేటి పథకాలకు, మురికి వాడల నిర్మూలనకు చక్కని కృషి సల్పాయి. పంచాయతీ చట్టం రాక ముందు సహకార చట్టం క్రింద వని చేస్తూన్న గ్రామీణ పునరుద్ధరణ సంఘాలు స్థానిక రెవిన్యూ అధికారులు. సహకార శాఖ అధికారుల ఆజమాయిషీలో వనిచేసేవి. గ్రామాభివృద్ధి కార్యక్రమాలలోను, సివిల్ కేసుల తగాదాల పరిష్కారం లోను ఇవి ఇంత వరకు ప్రశంసనీయమైన కృషి సల్పినందున, గ్రామీణ పునరుద్ధరణ సంఘాలే పంచాయతీ కమిటీలుగా చట్టబద్ధమైన రూపం ఇవ్వాలి. 2,500 నుండి 5,000 జనాభా గల గ్రామాలలో ఈ పంచాయతీలు లేర్పడాయి.

1928-48 మధ్య స్థానిక పరిపాలనను పటిష్టపరచటానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకొంది. లోకల్ ఫండు మంజూరీ సంఖ్యను పెంచి వారి అధికారాలను విస్తృతపరిచారు. జిల్లా బోర్డులకు ఎక్కువ అధికారాలు అప్పజెప్పటం జరిగింది. ప్రభుత్వం నామినేటు చేసిన సభ్యులు కలెక్టర్ కార్యధారం లగ్గించటానికి జిల్లా బోర్డు కార్యదర్శుల పదవులను సృష్టించారు.

వెయ్యికిమించి జనాభాగల గ్రామాలలో పాఠశాలల తనిఖీ నిమిత్తం పరిపాలనా సౌలభ్యం కోసం పర్యవేక్షణ స్థానిక పరిపాలన సంస్థలకివ్వడం జరిగింది.

3. ఇవి గ్రామ పంచాయతీలకు స్థిరమైన సౌకర్యాలను మాత్రమే అందగలవని తేల్చారు.

4. వీటి అధికార [illegible] లోగోళక భూస్వామ్యాన్నిబట్టి పర్యవేక్షణ సాంఘిక అవసరాల దృష్టిలోకావు.

పైన పేర్కొన్న లోపాలను సాధ్యమైనంత వరకు తొలగించటానికి 1958లో హైదరాబాద్ గ్రామ పంచాయతీ చట్టం ఏర్పడింది. ఈ చట్టంలో గ్రామ పంచాయతీల అధికారాలను విస్తృత పరచడమేగాక ఆర్థిక వనరులను వృద్ధిపరచటానికి ప్రయత్నించబడింది.

1956 గ్రామ పంచాయతీ చట్టం

1. వెయ్యి నుండి ఐదు వేల జనాభా గల అన్ని గ్రామాలలో గ్రామ పంచాయతీల నెలకొల్పుట.

2. మరీ చిన్న గ్రామాలైతే రెండు, మూడు గ్రామాలలో ఒక గ్రూపు నేర్పరచి గ్రామపంచాయతీ యానిటు స్థాపించుట.

3. జనాభా పట్టికలలో సభ్యులందరూ గ్రామపథ సభ్యులై ఉండుట.

4. పంచవర్షంలో రెండు సార్లైనా గ్రామ పథం నేర్పాటుచేసి, ప్రస్తుత పంచవర్షంలో గ్రామ పంచాయతీలు చేబట్టిన కార్యక్రమాల గురించి రానున్న పంచవర్షానికి చేబట్టనున్న కార్యక్రమాల గురించి గ్రామపథల ఆమోదం పొందుట.

(150) మంది ఓటర్లలో ఒక నియోజకవర్గం ఏర్పరచి, జనాభానుబట్టి గ్రామాలను 8 మంది 12 నియోజకవర్గాలుగా విభజించాడు. అంటే, గ్రామపంచాయతీలలో కనీస సభ్యులసంఖ్య 8. గరిష్ట సభ్యుల సంఖ్య 12 అన్నమాట. హరిజన, గిరిజన సభ్యులకు సీట్ల రిజర్వేషన్ లభించింది. ఎన్నికైన సభ్యులు తమలో ఒకరిని సర్పంచుగాను, మరొకరిని ఉపసర్పంచుగాను ఎన్నుకొంటారు. మొదటి దశాబ్దిలో గ్రామ పంచాయతీల కాలపరిమితి 3 సంవత్సరాలు నిర్ణయించబడింది. అవసరమైనపుడు ప్రభుత్వం వీటి కాలపరిమితిని ఒక సంవత్సరం వరకు పొడిగించవచ్చును. సర్పంచును అధికారం నుండి తొలగించడానికి 2/3 మెజారిటీ అవసరం ఉపసర్పంచ్‌ను కేవలం మెజారిటీ ఓటుతో తొలగించవచ్చు పంచాయతీ కమిటీ సమావేశాలకు సర్పంచు అధ్యక్షత వహిస్తారు. ఈ కమిటీ సమావేశాలు నెలకొకసారి తప్పనిసరిగా జరుగవలసి ఉంటుంది. ఈ చట్టాన్ని పరిశీలించిన వన్నతే గ్రామపంచాయతీల కార్యనిర్వహణ ఎక్కువగా సర్పంచ్ దక్షతపై ఆధారపడి ఉన్నట్టగుపిస్తుంది.

విస్తృతమైన కార్యరంగం

గ్రామపంచాయతీల విధులనుమళ్ళింగా మూడుభాగాలు చేయవచ్చు (1) తప్పని సరిగా చేయవలసినవిధులు (2) యోచించి నిర్ణయించుకొన్న విధులు

(3) ఐచ్ఛికాయింపుపై వచ్చిన విధులు గ్రామపంచాయతీల విధులలో పరిపాలన పరమైన విధులు పారకవిధులు, సాంఘిక సంక్షేమ విధులు, అభివృద్ధి విధులు, గణాంకశాఖ విధులు, న్యాయ శాఖ విధులు, పోలీసుశాఖ విధులు-ఇలా ఎంతో కార్యధారాన్ని పంచాయతీలకప్పగించడం జరిగింది. గ్రామ పారిశుద్ధ్యం ప్రజారోగ్యం, మంచినీటి సరఫరా రహదార్లు, భవనాలు రోడ్లకిరువైపుల మరుగుదొడ్ల కాల్వలనిర్మాణం, పబ్లిక్ లాటెరీలు స్నానాలగదులు, బ్రాగేసీటి బావుల, చెరువుల నిర్వహణ, ప్రసూతిశాలలు శిశు సంక్షేమ మందిరాల నిర్మాణం అంటురోగ నియంత్రణకు చర్యలు, అవసరం లేని గుంటలు, నూతల పూడ్చివేసి, బండ్ల బొడ్లు, పండ్ల మార్కెట్లు, దర్శశాలల నిర్మాణం, గ్రామీణ రోడ్ల నిర్మాణం. వైద్యశాలల పై పర్యవేక్షణ మొదలైనవి పౌర విధులలో చేర్చబడినవి. విద్య, సాంఘిక సంక్షేమం, లైబ్రరీలు, విశ్రాంతి స్థలాలు, పశుశాలయాలు,

(మిగతా రేపు పేజీలో)

ఆమె వేసిన 'శిక్ష'

ఇటీవలే సినిమా రాలనంతజనం. ఆ సినిమా ఆలోచేపేడుదల. అందుకే జనం థియేటర్ లోపల కిక్కిరిసిపోయింది. ఆడ-మగ తెలియకుండావుంది. టిక్కెట్లకై చీమల బారులా నిలుచున్నారు జనం. ఇక అధిమాన సంఖ్యలగోల చెప్పరాకుండా వుంది.

నామిత్రుడు కృష్ణనేను సినిమాకెళ్ళాము ముందుగానే మావాడు అడ్వాన్సుబుకింగ్ టిక్కెట్లు తీసుకున్నాడు. అందుకే మాకే మంత యిబ్బంది అనిపించలేదు హాయిగా వెళ్ళి హాలులోకూర్చున్నాము. మా ముందు సీట్లో ఒకఆమ్మాయి వచ్చికూర్చుంది. ఆమె నీలిరంగుచీరతో, ఆదేరంగు బ్లౌజుతో, నుదుట చుక్కబొట్టు, విశాలమైన కన్నులతో, నల్లని తనకురులతో తెల్లనిపూలు తురుముకుంది. ఆమెనుచూస్తే సినిమాల్లోని చంద్రికకలావుంది.

పిక్చర్ మొదలైంది. పేరు చూయిస్తున్నారు. మావాడు కనకవి చూయించే పేర్లన్నీ చదువుతున్నాడు. "ఒరేయ్; చంద్రికకనకదాసాంబిరోయ్;" అంటూ నా భుజంపై చెయ్యివేసి చెప్పాడు. చంద్రికకనగానే మావాడు అనేసరికి ఆ అమ్మాయి మెల్లగా వెనక్కి తిరిగిచూసింది.

పిక్చర్ మొదలైంది. రెండుపాటలు కూడా అయినాయి. మావాని చూపులన్నీ పిక్చర్ పైనలేవు. ఆఅమ్మాయిపైపే చూస్తూ ఎన్నోసారి చూస్తున్నాడు. తెరపిదకు నాకేదో ఇదిగావుంది. ఆ అమ్మాయి ప్రక్కన ఎవరోస్టూడెంట్స్ కూర్చున్నారు.

ఆ అమ్మాయి అప్పుడప్పుడు వెనుకకిరిగి చూస్తోంది. మావాడు కుర్చీక్రిందనుండి ఆమెవైపుకళ్ళకు తనకళ్ళు జాకిస్తున్నాడు కాబోలు. అందుకే ఆ అమ్మాయి వెనక్కి తిరిగిచూస్తోంది. ఆ అమ్మాయి అలా వెనకకు తిరిగిచూస్తున్నప్పుడల్లా తన నల్లని కురులలో తురుముతున్న నీరమల్లెలు పరిమళాలను విరజిమ్ముతున్నాయి. నా నాసికపుటాలు ఆదరగొడుతున్నాయి. నేనూ ఆమెవైపే చూస్తూ కూర్చోవాలనుకున్నాను. కాని మేమిద్దరమూ సినిమా చూడకుండా ఆ అమ్మాయినే చూస్తూ కూర్చున్నామంటే కుర్రసినిమా వాళ్ళనుకుంటారు.

ఇంటర్ వెల్ అయింది. టీక్రాగడానికి నేను బయటకొచ్చాను. వాడుమాత్రం రాలేదు. అక్కడే తూర్చున్నాడు. ఆ అమ్మాయితో మాట్లాడి సరిపడటం చేసుకునే అంతటివాడని తెలిసే వాన్ని రమ్మన

"రసస్రవంతి"-"కావ్య సుధ"

మంటూ నేనొక్కడినే టీక్రాగడానికి బయటికొచ్చాను. మళ్ళీ తిరిగివెళ్ళేసరికి మావాడు చిరుచిరునవ్వులు చువ్వుతున్నాడు.

"ఏరా! ఎంటీ సంగతి" అన్నాను.

"సంగతిలేదు గింగతీలేదు కూర్చోరా! అందరూ మనలనే చూస్తున్నారు" అన్నాడు వాడు.

"ఏమైనా మాట్లాడావా!" అన్నాడు నవ్వుముఖంతో.

"ఏమి మాట్లాడలేదురా! బాబూ-పేరు మాత్రం చెప్పండి!"

"ఆ!! పేరు చెప్పింది. ఏం పేరు చెప్పరా!" అంటు ఉత్కంఠతో అన్నాడు.

"అబ్బ! ఆగరా!! చెబుతాను నీవు మాత్రం నావైపు చూడకుండా అటు సినిమాచూడు" అన్నాడు.

సరే అలాగేనంటూ సినిమా చూస్తుంటే మధ్యలో "చంద్రికక" అన్నాడు.

"ఒరేయ్ కృష్ణ! మనము మొదట అనుకున్న పేరే నిజమైందిరోయ్" అన్నాడు.

సినిమా వదిలేశారు. ఆ అమ్మాయిని వెంబడిద్దామన్నారు మావాడు. అలాగే సరే నన్నాను. ఆ అమ్మాయి మరోఅమ్మాయిని కల్సుకొని బస్సుస్టాపు దగ్గరకువచ్చింది. ప్రక్కనున్నవాళ్లదూని మక్కెలిరిగిదం కాదు.

ఇంటర్ వెల్ అయింది. టీక్రాగడానికి నేను బయటకొచ్చాను. వాడుమాత్రం రాలేదు. అక్కడే తూర్చున్నాడు. ఆ అమ్మాయితో మాట్లాడి సరిపడటం చేసుకునే అంతటివాడని తెలిసే వాన్ని రమ్మనటంలో అంతటివాడని తెలిసే వాన్ని రమ్మన

"రసస్రవంతి"-"కావ్య సుధ"

మంటూ నేనొక్కడినే టీక్రాగడానికి బయటికొచ్చాను. మళ్ళీ తిరిగివెళ్ళేసరికి మావాడు చిరుచిరునవ్వులు చువ్వుతున్నాడు.

"ఏరా! ఎంటీ సంగతి" అన్నాను.

"సంగతిలేదు గింగతీలేదు కూర్చోరా! అందరూ మనలనే చూస్తున్నారు" అన్నాడు వాడు.

"ఏమైనా మాట్లాడావా!" అన్నాడు నవ్వుముఖంతో.

"ఏమి మాట్లాడలేదురా! బాబూ-పేరు మాత్రం చెప్పండి!"

"ఆ!! పేరు చెప్పింది. ఏం పేరు చెప్పరా!" అంటు ఉత్కంఠతో అన్నాడు.

"అబ్బ! ఆగరా!! చెబుతాను నీవు మాత్రం నావైపు చూడకుండా అటు సినిమాచూడు" అన్నాడు.

సరే అలాగేనంటూ సినిమా చూస్తుంటే మధ్యలో "చంద్రికక" అన్నాడు.

"ఒరేయ్ కృష్ణ! మనము మొదట అనుకున్న పేరే నిజమైందిరోయ్" అన్నాడు.

సినిమా వదిలేశారు. ఆ అమ్మాయిని వెంబడిద్దామన్నారు మావాడు. అలాగే సరే నన్నాను. ఆ అమ్మాయి మరోఅమ్మాయిని కల్సుకొని బస్సుస్టాపు దగ్గరకువచ్చింది. "ఆరేయ్ కృష్ణ! యికలాభం లేదన్నాను మావాడితో." ఒకటవ నెంబర్ బస్సు వచ్చింది. ఇద్దరూ వెళ్ళిపోతారేమోనను కున్నాము. కాని తనితో వచ్చినఆమ్మాయిని బస్సెక్కించి తను అక్కడే నిల్చుంది. ఆయితే మనస్లాల్ చెడిపోలేదనుకున్నాం.

2, 45, 90, 91, 107, 128. ఆమె యేబస్సెక్కాలోగాని ఆ యాటలో వెళ్ళవలసిన బస్సులన్నీ వెళ్ళాయి. ఆ అమ్మాయి యే బస్సులో ఎక్కలేదు. మాకు ఆశ్చర్యమేసింది. ఆమె మరో అతని కారకు వెయిట్ చేస్తుందేమో అనుకున్నాము.

తుంపరగా వర్షం కురుస్తోంది. హుంసలా మెల్లగా సడికి ప్రారంభించింది. మేమిద్దరమూ ఆమె వెనకాలే మెల్లగా నడుస్తున్నాము. అలా ఆమె నడుస్తూ చిక్కడపల్లి దాటింది. అప్పుడప్పుడు వెనుతిరిగిచూసి చిన్నగా నవ్వుతోంది.

"ఒరేయ్! కృష్ణ నాకాళ్ళు పీకుతున్నాయి. ఎదరా బస్సెక్కుదాము. యింకా యెంతదూరం ఆ అమ్మాయి వెనకాల నడుస్తూపోదాము" అన్న నామాట వాడు పినిపించుకుంటేనా అలాగే ఆమె వెనకాల నడుస్తూ నారాయణగూడ దాటినాము. ఎవరైనా మనల వెనకాలనుండి చూస్తారేమో నని కాలేజు మావాడు మరో పుల్ పాంట్ పైనుండి నడుస్తున్నాడు. అలాగేరా నాబంగ్లా అన్నాను.

వర్షం మరికొన్ని జోరుగానే పడుతోంది.

ఇలాగే ఈ వానలో తడుస్తు ఆ అమ్మాయి వెంట తిరిగామంటే వాళ్ళయిన్లు చూడ్డమేకాదుగా రేపు యే గాంధీహాస్పటల్‌కో వెళ్ళాలి" అన్నాను.

"అయినా ఏమీ పర్వాలేదు, పదరా నన్నాని" అంటూ లాక్కెళ్తున్నాడు.

ఆ అమ్మాయి వై.ఎమ్.సి.ఎ. టర్న్ అయింది. బస్టాండ్ దాటగానే కాలేజు ఆ అమ్మాయి చెప్పు బొంతరాయికి తగిలి పుటుకుమన్నది. అటు-ఇటు చూసింది. పట్టుపెట్టికింది. లాభంలేదు. కాలేజు మావైపుచూసింది. ఆ బస్టాండ్ లో యే మెకానిక్ దుకాణం కానరాలేదు.

నేనుమావాడితో నాకప్పుడు జ్ఞాపకమొచ్చిన శ్రీ ఉత్పలగారి "ఈ జంటనగరాలు-హేమంతశిశిరాలు" లోని కొన్ని మా ఈ పరిస్థితిని చిత్రించినటువంటివద్యాలు.

"బొంతరాయి తగిలి పుటుకుమన్నది చెప్పు.

నడిబజారులోన నగరాలు,
వెంటనే రెయిలేజులు వెనకినాడ
జటు కాగితములు ప్రాతయుత్తరములు
పక్కనుండొక్క పైనయుదినలకున్న
జేజుగుడ్డతో మేనిమిద్దెనుడుడిచి.
తెగినచెప్పులో నతికష్టముగనుగనిలి
అరుగుగేల నామడయట్లు నడచునపిడి
చెప్పతిని విలపించిలాడి తెలెప్పపిడి
పగిడిపూర్గిగా తెగినది పాడిక
చెప్పుకేలబట్టి చేరుదామన్నా
తెరుదుపడినవాడు దెదురునేమో
ప్రాతచెప్పులనుచు బాలపేయుదమన్న
ప్రాణ మొప్పర్లదు..... ...అని"

"అరేయ్ గాడిదా! ఈదుకోరా! నాకేమో జాలివేస్తోంటే నీవేమో పద్యాలు పలికిస్తున్నావు" అన్నాను కోపంగాచూస్తూ.

"నీకంత జాలిగావుంటే పాపం! నీ చెప్పులివ్వరాదు" అన్నాను. వాడు అంటకూ సంసిద్ధమైనాడు. ఒరేయ్ బాబు వొద్దురా అని అగిట్టేశాను.

ఆ అమ్మాయి అలాగే ఇంటర్ కాలేజీలోకి వెళ్ళింది.

"ఇకయింతే సంగతులు ఏదమన్నాను" మావాన్ని, వాడిచోరణి వాడిదే"

"కాస్తా ఆగరా! మళ్ళీ ఆ అమ్మాయి 5 నిముషాలలో బయటికి వస్తుంది." అన్నాడు.

నాకు కాళ్ళు పీకుతున్నాయి. వెళ్ళి ఒక అరుగుపై కూర్చున్నాను. వాడుకూడా వచ్చి నా ప్రక్కన కూర్చున్నాడు. వర్షమలో తడిసినందుకు నాకు చలిచలిగా వుంది. ఐదు పది నిదిహేను నిమిషాలయింది. ఎంతోమంది అమ్మాయిలు పోతున్నారు. కాని ఆ అమ్మాయిమాత్రం వెళ్ళలేదు. అని అనుకుంటున్నాము. ఇద్దరమూ అంతలోనే కొంచెం అమ్మాయిలతో కలసి బయటికొచ్చింది. నేను చటుక్కున తన చెప్పువంక చూశాను. ఎదో నిమ్నుతగిలించింది.

మళ్ళీ ఆ అమ్మాయి వెనకాల నడుస్తున్నాము. మావాడు బనాయించడం మొదలెట్టాడు. ఆ అమ్మాయిలంతా వై.ఎం.సి.ఎ బస్సుస్టాపు దగ్గరకే వెళ్లున్నారు. చకచకా ఆ అమ్మాయిలతో మళ్ళీ కలుస్తానని చెప్పి మహిళా కళాశాలలోకి వెళ్ళింది.

ఇకమావాడు చెబుతే వినడని తెలిసి నేనువచ్చి బస్సెక్కాను. అప్పుడునాలుగు ఇరవై అయింది. టైమ్. మేము ఆ అమ్మాయి వెనకాల తిరుగుతూ 2 గంటలయింది. బస్సు కదులుతుండగా వడుగెత్తివచ్చి వాడుకూడా బస్సుక్కాడు చేశాడు.

"ఒరేయ్! కృష్ణ పాపం ఆ అమ్మాయి దగ్గర డబ్బులు లేనట్టున్నాయిరా అందుకే అక్కడినుండి యింతదూరం నడిచి వచ్చింది. అందులోమనం ఆ అమ్మాయి వెనకాల వస్తాం. పాపం ఎంతదాదవకిందో ఏమో చివరికు మనల్ని తప్పించుకుంది. కాని ఆ అమ్మాయి మనకు జుత్తిపట్టేట్టుగా మాంచి కిక్కపేసింది. కడుపులో ఒకటే ఆకలి కాళ్ళు పీకుతున్నాయిరా!

పంచాయతీరాజ్‌సంస్థలు: ప్రజాస్వామ్యం

గ్రామరాజ్యాన్ని స్థాపించడం ద్వారా మన దేశంలో రామరాజ్యాన్ని సాధించాలని గాంధీజీ కలలు కన్నారు. స్థానిక స్వపరిపాలనా సంస్థలను స్థాపించి వాటిని పటిష్టం చేయాలన్న విధానం మన స్వాతంత్ర్యోద్యమంలో ఒకఅంతర్భాగంగా వుండేదన్న విషయం మనందరికీ తెలుసు. దేశ సౌభాగ్యం మన గ్రామ సీమలపై ఎక్కువగా ఆధారపడి వున్నదన్న విషయం మన జాతీయ నాయకులు ఎన్నడో గుర్తించారు. ఇటీవల పరిశోధనలో ఒక ముఖ్య విషయం తెలియవచ్చింది. అదేమంటే 1928 వ సంవత్సరంలో సర్దీయు శ్రీ మోతీలాల్ నెహ్రూ, శ్రీ నిరంజన్ దాస్, శ్రీ హకీమ్ అజ్మల్ ఖాన్ ప్రభృతులు స్వాతంత్ర్యం సిద్ధించిన తదుపరి భారతదేశానికి పంచాయతీల ప్రాతిపదికపై ఒక రాజ్యాంగాన్ని రచించారు. నవభారత రాజ్యాంగం ఈ విధంగానే రూపొందగలదనే ఎందరో నాయకులు

ఎన్. యతిరాజారావు

రాష్ట్ర పంచాయతీరాజ్య పరిషత్తు అధ్యక్షులు

తలంచారు. అలాజరుగనందుకు రాజ్యాంగ నిర్మాణ సభలో పెక్కుమంది సభ్యులు తమ విచారాన్ని వ్యక్తపరిచారు. పరిమిత పంచాయతీలను స్థాపించాలని ఒక నిర్దేశక సూత్రాన్నిమాత్రం రాజ్యాంగంలో పొందుపరచడం జరిగింది.

నవభారతనిర్మాత, భారతరత్న పండిత్ జవాహర్‌లాల్ నెహ్రూగారికి గ్రామసీమల పైన అపారమైన ప్రేమ వుండేది. ప్రజాస్వామ్యంపై అచంచల విశ్వాసం వున్న ఆయనకు గ్రామప్రజల స్వశక్తిపై ఎంతో నమ్మకం వుండేది. అతిగాక నూటికి ఎనభై వంతుల మంది ప్రజలు నివసించే గ్రామాలు అభివృద్ధి చెందనిదే భారత దేశం ముందుకు పోజాలదని ఆయన గట్టిగా నమ్మారు. ఆ నమ్మకం ఫలితమే 1952లో దేశవ్యాప్తంగా ప్రారంభమైన సమాజ వికాస పథకాలు. వివిధ సాంకేతిక రంగాలలో నిపుణులైన అధికారులు, ప్రజాప్రతినిధుల సలహాల మేరకు అభివృద్ధి కార్యక్రమాలను రూపొందించి ప్రజల సహకారంతో వాటిని అమలు చేయాలన్నదే ఈ సమాజ వికాస కార్యక్రమాల ధ్యేయం.

మొదటిప్రణాళికా కాలంలో అనుకున్న మేరకు ఈ కార్యక్రమాలు విజయాన్ని పొందలేక పోయాయి. ఈ విషయాన్ని దర్యాప్తు చేసిన బల్వంతరాయ్ మెహతా కమిటీ వారు ఈ కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులకు అప్పచెప్పాలని సూచించారు. ఈ సిఫారుసులను అనుసరించి గ్రామాలలో పంచాయతీ, బ్లాకు స్థాయిలో పంచాయతీసమితి, జిల్లాస్థాయిలో జిల్లాపరిషత్తులనే మూడు అంచల గ్రామీణ స్వపరిపాలనా సంస్థలను మొట్టమొదటిసారిగా స్థాపించిన ఘనత రాజస్థాన్‌లోపాటు మన రాష్ట్రానికే దక్కింది. ఈ నాడు మన గ్రామ పంచాయతీ ప్రజలు ఎన్నుకున్న సభ్యులలో కూడుకొని వుంటుంది. ఆ సభ్యులాయందరూ 'సర్పంచ్' అనే తమ నాయకుని ఎన్నుకుంటారు. రోడు, వీధులను శుభ్రపరచడం, దీపాలను పెట్టడం, ముడుగు నీటి పారుదల మంచినీటి సౌకర్యం వంటి విధులను పంచాయతీలకు అప్పగించడం జరిగింది. ఆర్థిక సోమత, వీలుఉన్నబోట్లా ఇతర ప్రజాక్షేమ కార్యక్రమాలనుకూడా పంచాయతీలు చేపట్టడానికి వీలు కల్పించబడింది. ఇక బ్లాకు స్థాయిలో ఏర్పడ్డైన పంచాయతీ సమితికి నిమాణనికాన కార్యక్రమాలను, ఇతర అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించే అధికారాలు ఇవ్వబడ్డాయి. ఇదిగాక ప్రభుత్వం అప్పజెప్పే ఏ సంస్థను గానీ, కార్యక్రమాన్నిగానీ, ప్రభుత్వ ప్రతినిధిగా పంచాయతీ సమితి చేపట్టడానికికూడా వీలుకల్పించడం జరిగింది. పంచాయతీ సమితిలో ఆ బ్లాకులోని గ్రామ పంచాయతీల సర్పంచులు, ఆ ప్రాంతపు శాసన సభ్యులూ మరికొందరు కోఆప్టెడ్ సభ్యులూ వుంటారు. వారంతా సమితి అధ్యక్షుని ఎన్నుకుంటారు.

ఇకపోతే, జిల్లాస్థాయిలో ఏర్పడ్డ జిల్లా పరిషత్తు సమితి కార్యక్రమాలపాలను పర్యవేక్షిస్తూ వాటిని సమన్వయ పరుస్తూ వుంటుంది. నెకంతరీ విద్యాబోధన పూర్తిగా జిల్లాపరిషత్తులపరం చేయబడినది. ఇదిగాక, సమాజ సంక్షేమ కార్యక్రమాలు, కొన్ని మధ్యతరహా నీటి వాడుదల సౌకర్యాలను కూడా పరిషత్తులు నిర్వహిస్తాయి. పంచాయతీ సమితి అధ్యక్షులు, జిల్లా కలెక్టరూ ఆ ప్రాంతపు శాసన సభ్యులూ, మరికొందరు కోఆప్టెడ్ సభ్యులూ, జిల్లాలోని పార్లమెంటు సభ్యులూ జిల్లా పరిషత్తులో సభ్యులుగా వుంటారు.

1959 నవంబరు 1వ తేదీన అమలులోనికివచ్చిన ఈ సంస్థలు ప్రజోపయోగకరమైన ఎన్నో కార్యక్రమాలను విజయవంతంగా చేపట్టాయి. కొన్ని కొన్ని విషయాలలో అనుకున్న మేరకు విజయాన్ని సాధించలేక పోయిన మాటకాదనలేనిదే. ఈ విషయాలను ప్రస్తావించే ముందు వీటినుంచి మనం ఎట్టి పరిజ్ఞానాలను ఆశించామో ఇప్పుడు చెప్పుకుందాము.

మొట్ట మొదటి విషయం ప్రజాస్వామ్యపు పునాదులు గట్టిగా వుండాలంటే స్థానిక స్వపరిపాలనా సంస్థలను పటిష్టం చెయ్యక తప్పదు. ప్రమిత్వాధికారాన్ని ఏ కొద్ది మందికో అప్పగించక, వివిధ స్థాయిలలో వేలకొలది మంది ఎన్నికైన ప్రజాప్రతినిధులపరం చేస్తే నిరంకుశత్వం అనే తిరోగమనాన్ని నివారించటం జరిగింది. రెండవది - ప్రజాస్వామ్యం

(మిగతా రేపు పేజీలో)

వర్తమాన ఐంద్రజాలికుడు కామేశ్

రేడియోను పోలిన కాస్త పెట్టెనుండి మీరు కోరిన ఏ పాటనైనా వినిపిస్తుంటే నమ్మడం కష్టసాధ్యం కాని యువ ఇంద్రజాలికుడు బావరాజు కామేశ్ చేసి చూపే తమత్కారాలలో అదొక్కటి. మీరు తెలుగు సినిమా పాటనే కాదు, హిందీ సినిమా పాటను కూడా వినవచ్చు. అంతేకాదు. ఆ పెట్టెలో నుండి వక్షపాతీలు, కూర కూడా పుట్టించగలరు.

స్టేజీమీద మీరు కోరిన ఏ వస్తువునైనా ఆయన సృష్టించగలరు. రేడియోలు, చీరెలు, ఇతర వస్తువులతో స్టేజీని నింపివేయ గలరు.

కాకినాడ జిల్లాలో జన్మించిన కామేశ్ ఆంధ్రా యూనివర్సిటీలో గణిత శాస్త్రంలో పట్టం పుచ్చుకున్నారు. నూనూగు మీసాల వయసులోనే ఆయన దృష్టి ఇంద్రజాలం హిప్నాటిజం పైపు మళ్ళింది. ఒక కోయవానివద్ద ఆయన ఇంద్రజాలవిద్యలో తొలిపాఠాలు నేర్చుకున్నారు. రెండేళ్ళ అభ్యాసం తర్వాత 1967లో మొదటి ప్రదర్శన కాకినాడలో ఇచ్చారు. వి వి నటి జనన తండ్రివగ్గర, ప్రముఖ ప్రఖ్యాత ఇంద్రజాలికుడు కీ. శే. శ్రీ ఎ. సి. సర్కార్ వద్ద కూడా కొంత శిక్షణ చేశారు. తర్వాత ఇంద్రజాల ప్రదర్శనను వృత్తిగా చేపట్టి ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలలో సుమారు 230 ప్రదర్శనలిచ్చారు.

ఆ మధ్య రాజభవన్‌లో గవర్నర్ ఓబులరెడ్డి సమక్షంలో ఇచ్చిన ఒక ప్రదర్శనలో పట్టిచేతులలో నుండి బియ్యం గింజలు రాలేటట్టు చేశారు. మొదట జాకీచేతులను అందరికీ చూపుతారు. తర్వాత పేకముక్కలను చేతిలోకి తీసుకొని కలపడం ప్రారంభిస్తారు. అందులో నుండి దాన్యం రాలుతుంది.

హిప్నాటిజం అంటే ఎడుటి బాజీ నమ్మించే విద్య తప్ప ఇంకేమీ కాదని కామేశ్ సులభ నిర్వచనం చెబుతారు. మీకు తలనొప్పిగుంది అని ఆయన చెప్పాడంటే మీరు నిజంగా ఉందని నమ్మేస్తారు. తలనొప్పి వచ్చినట్టుగానే తోస్తుంది. గణిత శాస్త్రంలో పట్టభద్రుడైన కామేశ్ హిప్నాటిజాన్ని వృత్తిగా ఎంచుకున్నారు. ఈ రంగంలో తన ప్రతిభ రాణించడానికి విస్తృత అవకాశాలు ఉన్నాయని ఆయన అభిప్రాయం.

ఈమధ్య కామేశ్ ఎక్స్‌రే కళ్ల సంపాదించారు. కళ్ళకు గంతలు కట్టుకుని రద్దీగాఉన్న వీధులలో మోటారు సైకిలు, జీపు నడపగలరు. ఆంధ్ర ప్రాంతంలోని అనేక పట్టణాలలో ఆయన అవనిచేసి కొంతమందిని ఆశ్చర్యచకితులను చేశారు. ఈవని ఇతర ఇంద్రజాలికులు కూడా చేస్తుంటారు. కామేశ్ ఒక అడుగు ముందుకువేశారు. మీరు చేతిలో పేకముక్కలు పట్టుకుని ఇంట్లో కూర్చుంటే ఆయన పోలీసేసి మీచేతిలో ఏ డేముక్కలు ఉన్నాయో చెప్పగలరు.

చెక్కపెట్టెనుండి చీరెను సృష్టిస్తున్న దృశ్యం

కామేశ